**Surya, Hyderabad, July 30, 2010**




## జాతీయ పోటీలకు ఫిట్-జీ విద్యార్థులు

మేజర్‌న్యూస్, సిటీబ్యూరో: విద్యార్థుల్లో ఉన్న ఐటి ప్రతిభను వెలికితీసేందుకు టాటా కన్సల్టెన్సీ సర్వీస్ నిర్వహించిన టిసిఎస్ ఐటి విజ్ 2010కు విశేష ఆదరణ లభించింది. గురువారం కింగ్‌కోఠి భారతీయ విద్యా భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగరంలోని పలు పాఠశాలలనుంచి సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కమ్యునికేషన్స్ శాఖ ముఖ్య కార్యదర్శి కె. రత్నప్రభ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి విద్యార్థులు అన్ని రంగాల్లో అద్భుత ప్రతిభ కల్గి ఉన్నారని, వారికి ఏ రంగంలోనైనా అపరిమిత జ్ఞానం ఉండటం ఎంతో అభినందనీయమ న్నారు. అనంతరం టిసిఎస్ వైస్ ప్రెసిడెంట్, రీజినల్ హెడ్ ఎన్. చంద్రశేఖరన్ మాట్లాడుతూ నేడు ప్రపంచం మొత్తం టెక్నాలజీ దిశగా పయనించి అన్నిరంగాల్లో ఆ సేవలను విని యోగించుకుంటుందన్నారు. అనంతరం క్విజ్‌లో గెలుపొన్న ఫిట్-జీ విద్యార్థులు కృష్ణ అఖిల్, రోహన్ నాయుడు, లిటిల్ ఫ్లవర్ స్కూల్ (అబిడ్స్) విద్యార్థులు సయ్యద్ ముర్తుజా హష్మి, బి. అశర్‌లకు రత్నప్రభ చేతుల మీదుగా లాప్‌టాప్‌లు, ఎంపి త్రీ ప్లేయర్స్ ఎలక్ట్రానిక్ పరికరాలు అందించారు.